చదువు

ఈనాడు హైదరాబాద్ 10

బుధవారం జనవరి 24, 2018 ■ e-mail: edc@eenadu.in

బీఈ/ బీటెక్ కోర్సుల్లో ప్రవేశానికి జాతీయస్థాయిలో నిర్వహించే పరీక్ష జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ). ఇందులో రెండో దశ అయిన అడ్వాన్స్‌డ్ పరీక్ష... ఐఐటీ సీటును ఖరారు చేస్తుంది. 2018 నుంచీ పూర్తిగా దీన్ని ఆన్‌లైన్ (కంప్యూటర్ బేస్డ్ టెస్టు) పద్ధతిలోకి మార్చారు. దీనిపై అభ్యర్థులు అనవసర ఆందోళనలకు గురికాకుండా ముందస్తుగా తగిన అవగాహన ఏర్పరచుకోవాలి. ఆన్‌లైన్ పద్ధతికి అలవాటు పడే విధంగా సాధన చేయాలి.

జేఈఈ-2018

అడ్వాన్స్‌డ్‌గా.. ఆన్‌లైన్‌లో!

2018 జేఈఈ- అడ్వాన్స్‌డ్‌ను ఐఐటీ కాన్పూర్‌వారు నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఇదే విద్యాసంస్థ 2004, 2011ల్లో ఈ పరీక్షను నిర్వహించింది. పరీక్ష తీరు అనూహ్యమైనప్పటికీ... 2018 జేఈఈ అడ్వాన్స్‌డ్ రాయబోయేవారు ఈ పూర్వ ప్రశ్నపత్రాల సరళిని అవగాహన చేసుకుంటే మార్గం సులభతరమయ్యే అవకాశముంది.

2011 జేఈఈ అడ్వాన్స్‌డ్ ప్రశ్నపత్ర విశ్లేషణ

ఎం. ఉమాశంకర్
శ్రీ చైతన్య విద్యాసంస్థలు

» **ఫిజిక్స్ పేపర్-1:** మొత్తమ్మీద 36% తేలికపాటి, 34% మధ్యమ స్థాయి, 24% కఠినస్థాయి ప్రశ్నలున్నాయి. గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే.. మధ్యమస్థాయి ప్రశ్నలను కూడా తేలికగా తీసుకోరాదు. ఈ ప్రశ్నలన్నీ ఫిజిక్స్‌లో వేవ్స్ అండ్ సౌండ్స్, కరంట్ ఎలక్ట్రిసిటీ, కెపాసిటర్స్, ఎలక్ట్రో మాగ్నటిక్ ఇండక్షన్, రొటేషనల్ డైనమిక్స్, న్యూటన్స్ లాస్ ఆఫ్ మోషన్, ప్రాపర్టీస్ ఆఫ్ ఫ్లూయిడ్స్‌ల నుంచి ఇచ్చారు. ఎలక్ట్రోస్టాటిక్స్, హీట్ అండ్ థర్మోడైనమిక్స్, మోడర్న్ ఫిజిక్స్, ఎస్‌హెచ్‌ఎం, రొటేషనల్ డైనమిక్స్ వంటి అధ్యాయాల నుంచి కఠినస్థాయి ప్రశ్నలను అడిగారు.

ఫిజిక్స్ పేపర్-1లో మెకానిక్స్‌పై 31%, హీట్ అండ్ థర్మోడైనమిక్స్‌పై 9%, ఎస్‌హెచ్‌ఎం అండ్ వేవ్స్‌పై 16%, ఎలక్ట్రోడైనమిక్స్‌పై 31%, మోడర్న్ ఫిజిక్స్‌పై 13% ప్రశ్నలను ఇచ్చారు.

» **ఫిజిక్స్ పేపర్-2:** దీనిలో 49% తేలికపాటి, 46% మధ్యమ స్థాయి, 5% కఠినస్థాయి ప్రశ్నలను అడిగారు. అయితే కైనమాటిక్స్, వర్క్, పవర్ అండ్ ఎనర్జీ, ఎస్‌హెచ్‌ఎం, ఎలక్ట్రో మాగ్నటిక్ ఇండక్షన్, కరంట్ ఎలక్ట్రిసిటీ, ఈఎంఐ అండ్ ఏసీ, మోడర్న్ ఫిజిక్స్ లాంటి అధ్యాయాల నుంచి మధ్యమ స్థాయిలో అడిగినప్పటికీ ఈ అంశాల నుంచి కఠినస్థాయి ప్రశ్నలు కూడా వచ్చాయి. పేపర్-2లో మెకానిక్స్‌పై 31%, హీట్ అండ్ థర్మోడైనమిక్స్‌పై 10%, ఎస్‌హెచ్‌ఎం అండ్ వేవ్స్‌పై 18%, ఎలక్ట్రో డైనమిక్స్‌పై 28%, మోడర్న్ ఫిజిక్స్‌పై 5%, ఆప్టిక్స్‌పై 9% ప్రశ్నలను ఇచ్చారు.

మెకానిక్స్, ఎలక్ట్రో డైనమిక్స్ లాంటి అధ్యాయాలపై పట్టు సాధించినవారికి ఫిజిక్స్ పేపర్‌లో మంచి మార్కులు సాధించడానికి అవకాశం ఉంటుంది.

» **కెమిస్ట్రీ పేపర్-1:** కోఆర్డినేషన్ కాంపౌండ్స్, సొల్యూషన్స్, ఎలక్ట్రో కెమిస్ట్రీ, స్టైక్యోమెట్రీ, స్టేట్స్ ఆఫ్ మ్యాటర్, హైడ్రో కార్బన్స్, ప్రాక్టికల్ ఇనార్గానిక్ కెమిస్ట్రీ లాంటివాటిపై మధ్యమస్థాయి ప్రశ్నలను లోతుగా ఇచ్చారు. జీఓసీ, న్యూక్లియర్ కెమిస్ట్రీ, అటామిక్ స్ట్రక్చర్ లాంటి అధ్యాయాలపై కఠిన స్థాయి ప్రశ్నలు వచ్చాయి.

ఫిజికల్ కెమిస్ట్రీపై 46%, ఆర్గానిక్ కెమిస్ట్రీపై 25%, ఇనార్గానిక్ కెమిస్ట్రీపై 24% ప్రశ్నలను ఇచ్చారు.

» **కెమిస్ట్రీ పేపర్-2:** మెటలర్జీ, కోఆర్డినేషన్ కాంపౌండ్స్, ప్రాక్టికల్ కెమిస్ట్రీ, సొల్యూషన్స్, అయానిక్ ఈక్విలిబ్రియం, కెమికల్ ఈక్విలిబ్రియం, కెమికల్ కైనెటిక్స్, సాలిడ్ స్టేట్స్, థర్మోడైనమిక్స్, కార్బొనైల్ కాంపౌండ్స్, ఈథర్స్, నైట్రోజన్ అండ్ ఇట్స్ కాంపౌండ్స్, బయోమాలిక్యూల్స్ లాంటి అధ్యాయాలపై మధ్య స్థాయి నుంచి కఠిన స్థాయి వరకూ ప్రశ్నలను అడిగారు. ఫిజికల్ కెమిస్ట్రీ నుంచి 43%, ఆర్గానిక్ కెమిస్ట్రీ నుంచి 36%, ఇనార్గానిక్ కెమిస్ట్రీ నుంచి 21% ప్రశ్నలు వచ్చాయి.

అంటే 2011 జేఈఈ పేపర్‌లో కెమిస్ట్రీలో ఎక్కువ శాతం ప్రశ్నలు ఫిజికల్ కెమిస్ట్రీ నుంచీ, తర్వాత ఆర్గానిక్, చివరగా ఇనార్గానిక్ కెమిస్ట్రీల నుంచి ఇచ్చారు.

ఇది గుర్తు చేయటంలో ముఖ్యోద్దేశం... ఈమధ్య కాలంలో జరిగిన జేఈఈ అడ్వాన్స్‌డ్ పేపర్లో కెమిస్ట్రీ కీలకమైన పాత్ర పోషిస్తోంది. అందులోనూ ఫిజికల్, ఆర్గానిక్, ఇనార్గానిక్ కెమిస్ట్రీల నుంచి సుమారుగా సమానస్థాయిలో ప్రశ్నలను ఈమధ్యకాలంలో ఇచ్చారు. కానీ 2011 జేఈఈలో ఫిజికల్ కెమిస్ట్రీకే ప్రాధాన్యం ఇవ్వటం గుర్తుంచుకోవాలి.

» **మ్యాథ్స్ పేపర్-1:** లాగరిథమ్స్, సెట్స్, మ్యాట్రిసెస్, క్వాడ్రాటిక్ ఈక్వేషన్స్, ప్రాబబిలిటీ, ట్రిగొనామెట్రిక్ ఈక్వేషన్స్, స్ట్రెయిట్ లైన్స్, పెరాబొల, మాక్సిమా అండ్ మినిమా వాల్యూస్, ఏరియాస్‌లపై మధ్య స్థాయి ప్రశ్నలను, డిఫరెన్షియబిలిటీ, డెఫినిట్ ఇంటిగ్రేషన్, హైపర్‌బొలా, ప్రోగ్రెషన్స్, ఇన్‌పర్స్ ట్రిగొనామెట్రిక్ ఫంక్షన్స్, కాంప్లెక్స్ నంబర్స్‌లపై కఠినస్థాయి ప్రశ్నలను ఇచ్చారు. మొత్తమ్మీద పేపర్-1లో ఆల్జీబ్రా నుంచి 38%, కాల్క్యులస్ నుంచి 33%; ట్రిగొనామెట్రీ నుంచి 14%, వెక్టార్ ఆల్జీబ్రా నుంచి 4%, టూ, త్రీ డైమెన్షనల్ జామెట్రీ నుంచి 13% ప్రశ్నలను ఇచ్చారు.

» **మ్యాథ్స్ పేపర్-2:** మాట్రిసెస్, క్వాడ్రాటిక్ ఈక్వేషన్స్, ఫంక్షన్స్, ఏరియాస్, పెరాబొల, హైపర్‌బొల, ప్రాబబిలిటీ, కాంప్లెక్స్ నంబర్స్ నుంచి మధ్య స్థాయి ప్రశ్నలనూ, క్వాడ్రాటిక్ ఈక్వేషన్స్, కాంప్లెక్స్ నంబర్స్, సర్కిల్స్, పెరాబొల, లిమిట్స్, కంటిన్యుటీ అండ్ డిఫరెన్షియేషన్, డెఫినిట్ ఇంటిగ్రేషన్స్‌ల నుంచి కఠినస్థాయి ప్రశ్నలను అడిగారు. 31% ప్రశ్నలను ఆల్జీబ్రా నుంచీ, 43% కాల్క్యులస్ నుంచీ, 18% కోఆర్డినేట్ జామెట్రీ నుంచీ, 9% వెక్టార్ ఆల్జీబ్రా నుంచీ అడిగారు.

ఎప్పటిలాగే కాల్క్యులస్ తర్వాత ఆల్జీబ్రా మ్యాథ్స్‌లో కీలకపాత్రను పోషిస్తున్నాయి. అందులోని అంశాలపై పట్టు సాధిస్తేనే ఫలితం ఉంటుంది.

మరిన్ని వివరాలు, స్టడీమెటీరియల్, ఆన్‌లైన్ పరీక్షలు, ప్రీవియస్, మోడల్ పేపర్ల కోసం www.eenadupratibha.net **చూడవచ్చు.**

ఇవి గమనించండి!

- 2018లో నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ ఆధారిత టెస్టుకు సంబంధిత వెబ్‌సైట్‌లో విద్యార్థులు తెలుసుకోవాల్సిన సూచనలతో కూడిన వీడియోను ఉంచారు.
- పరీక్ష హాల్లో విద్యార్థులు పాటించాల్సిన నియమ నిబంధనలూ, కంప్యూటర్ ఆధారిత టెస్టుకు సంబంధించిన ముఖ్య సూచనలూ అందులో పొందుపరిచారు.
- ఐఐటీ కాన్పూర్ మాక్ టెస్టును పూర్తిగా సద్వినియోగం చేసుకుంటే మేలో జరిగే తుది పరీక్షను సులువుగా ఎదుర్కోవచ్చు.
- అయితే... మాక్ టెస్టులో ఇచ్చిన విధంగానే ఫైనల్ జేఈఈ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ఉంటుందని భావించటం సరికాదు. కానీ మోడల్ ఆ విధంగా ఉండవచ్చు.
- ప్రవేశపరీక్షలో ఇచ్చే నియమ నిబంధనలు చదివి, అర్థం చేసుకున్నాకే ప్రశ్నలకు సమాధానాలు గుర్తించడం ప్రారంభించాలి.

2016 జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో తెలుగు రాష్ట్రాల నుంచి అత్యధిక సంఖ్యలో సీట్లు సాధించారు. మారిన కంప్యూటర్ ఆధారిత టెస్టులో కూడా మన విద్యార్థులు ప్రతిభ చూపేందుకు అవగాహనతో కృషి చేయాలి.

2018లో పరీక్ష ప్రశ్నల సరళిపై అంచనా

ఐఐటీ కాన్పూర్ నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ 2018 ఆన్‌లైన్ ప్రశ్నపత్రంపై మాక్ టెస్టును ఆ విద్యాసంస్థ వెబ్‌సైట్‌లో ఉంచారు. ఆ ప్రశ్నపత్ర విధానాన్ని గమనిస్తే 2018 జేఈఈ అడ్వాన్స్‌డ్ ప్రశ్నపత్ర నమూనా కిందివిధంగా ఉండొచ్చు.

విభాగం	ప్రశ్నల పద్ధతి	+ మార్కులు	- మార్కులు	ప్రశ్నలు	మొత్తం మార్కులు
సెక్షన్-1	ఇంటీజర్ టైపు	4	0	8	32
సెక్షన్-2	ఒకటి కంటే ఎక్కువ జవాబులు	4	-2	8	32
సెక్షన్-3	రెండు పేరాగ్రాఫ్‌లు, ఒక్కోదాంట్లో 2 ప్రశ్నలు; ఒకటి కంటే ఎక్కువ జవాబులు	4	-2	4	16
మొత్తం మార్కులు					80

అంటే ఆన్‌లైన్లో నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ 2018 ప్రశ్నపత్రంలో మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల నుంచి ఒక్కోదాంట్లో 20 ప్రశ్నలు, ఒక్కో సబ్జెక్టుకు 80 మార్కుల చొప్పున అంటే మొత్తమ్మీద పేపర్-1, 2లను 240 మార్కులకు నిర్వహించవచ్చని తెలుస్తోంది. గతంలో ప్రశ్నలకు ఇచ్చిన రుణాత్మక మార్కులకంటే ఎక్కువ రుణాత్మక మార్కులు; సెక్షన్-2, సెక్షన్-3 రెండిట్లోనూ ఒకటి కంటే ఎక్కువ సమాధానం ఉండే ప్రశ్నలు ఇవ్వటం గమనించవచ్చు.

మాక్ టెస్టులో మ్యాథ్స్‌లో ఆల్జీబ్రా, కాల్క్యులస్; ఫిజిక్స్‌లో ఎలక్ట్రో డైనమిక్స్, మెకానిక్స్, మోడర్న్ ఫిజిక్స్; కెమిస్ట్రీలో ఆర్గానిక్, ఫిజికల్ కెమిస్ట్రీలకు మాత్రమే ప్రాధాన్యం ఇచ్చారు.

బిజినెస్ డెవలప్‌మెంట్‌లో..

ఈ-పబ్లిషింగ్ (ఎక్స్‌ఎంఎల్, హెచ్‌టీఎంఎల్)
సంస్థ: Cassius Technologies
ప్రదేశం: హైదరాబాద్
స్టైపెండ్: నెలకు రూ.5000
లింకు: internshala.com/i/8482
గడువు: జనవరి 30, 2018
అర్హత: సంబంధిత నైపుణ్యాలున్న విద్యార్థులూ, ఇటీవలి గ్రాడ్యుయేట్లూ.

తాజా ఇంటర్న్‌షిప్స్

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)
సంస్థ: Gangez Support Services
ప్రదేశం: హైదరాబాద్
స్టైపెండ్: నెలకు రూ.10,000
లింకు: internshala.com/i/8483
గడువు: జనవరి 30, 2018
అర్హత: తెలుగు, హిందీ, ఆంగ్లభాషా నైపుణ్యాలు ఉన్నవారు.

వెబ్ డెవలప్‌మెంట్
సంస్థ:- Wedesign Solutions
ప్రదేశం: హైదరాబాద్
స్టైపెండ్: నెలకు రూ.5000
లింకు: internshala.com/i/8484
గడువు: జనవరి 30, 2018
అర్హత: హెచ్‌టీఎంఎల్, సీఎస్ఎస్, జావాస్క్రిప్ట్, జేక్వెరీ, వర్డ్‌ప్రెస్, జేఎస్ఓఎన్ నైపుణ్యాలు.

క్యూఏ టెస్టింగ్
సంస్థ: Mobigesture Software
ప్రదేశం: హైదరాబాద్
స్టైపెండ్: నెలకు రూ.14,000-రూ.16,000
లింకు: internshala.com/i/8485
గడువు: జనవరి 30, 2018
అర్హత: సంబంధిత నైపుణ్యాలున్న విద్యార్థులూ, ఇటీవలి గ్రాడ్యుయేట్లూ.

మరిన్ని ఇంటర్న్‌షిప్‌లకు **www.eenadupratibha.net** చూడవచ్చు.

అవుదామా.. అకౌంట్స్ ఆఫీసర్!

కామర్స్ అభ్యర్థులు డైరెక్ట్‌గా ఆఫీసర్ ఉద్యోగాన్ని సంపాదించుకునే అవకాశం వచ్చింది. కేవలం రాత పరీక్ష మార్కుల ఆధారంగా టీఎస్ఎస్‌పీడీసీఎల్‌లో జేపఓగా జాయిన్ కావచ్చు. ప్రధానంగా బీకామ్ డిగ్రీలో చదివిన సిలబస్‌నే గట్టిగా మరోపట్టు పడితే ఉద్యోగం ఖాయం చేసుకోవచ్చు.

తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీఎస్ఎస్‌పీడీసీఎల్) ఇటీవల 114 జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్ (జేఏఓ) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనికి ఆన్‌లైన్ దరఖాస్తు ఫిబ్రవరి 2న ప్రారంభమై అదే నెల 19తో ముగుస్తుంది. ఉద్యోగ పరీక్షను 25 మార్చి, 2018న నిర్వహిస్తారు. రాత పరీక్ష మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది. ఇంటర్వ్యూ ఉండదు.



డాక్టర్ ఎమ్. మల్లారెడ్డి
కామర్స్ సహాయ ఆచార్యులు

రాత పరీక్ష 100 ఆబ్జెక్టివ్ తరహా ప్రశ్నలతో 100 మార్కులకు ఉంటుంది. ఇందులో ప్రధానంగా రెండు విభాగాలు ఉంటాయి. మొదటి విభాగంలో ప్రధాన సబ్జెక్టుల నుంచి 80 మార్కులకు ప్రశ్నలు ఇస్తారు. రెండో విభాగంలో జనరల్ అవేర్‌నెస్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ నుంచి 20 మార్కులకు ప్రశ్నలు ఉంటాయి. పరీక్ష తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో జరుగుతుంది.

సిలబస్ విశ్లేషణ

విభాగం-ఎ లో మొత్తం 80 మార్కులకు కామర్స్ సబ్జెక్టుల నుంచి ప్రశ్నలు ఇస్తారు. ఇందులో అకౌంటెన్సీ, అడ్వాన్స్‌డ్ అకౌంటెన్సీ 35, కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటింగ్ 25, ఆడిటింగ్ 20 మార్కులకు ఉంటాయి.

అకౌంటెన్సీ, అడ్వాన్స్‌డ్ అకౌంటెన్సీ: ఈ సబ్జెక్టులో బీకామ్‌లోని మూడు సంవత్సరాల అకౌంటింగ్ సిలబస్‌ను ఇచ్చారు. దీని నుంచి దాదాపు 10 నుంచి 12 ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. ఫైనాన్షియల్ అకౌంటింగ్ భావనలు, సంప్రదాయాలు, అకౌంటింగ్ ప్రక్రియలోని వివిధ అంశాలైన చిట్టా, ఆవర్జా, సహాయక పుస్తకాలు, బ్యాంకు నిల్వల సమన్వయ పట్టిక, వినిమయ బిల్లులు, అంకణా, ముగింపు లెక్కలు తదితరాలను సూత్రాల సహా లోతుగా చదవాలి. సాధ్యమైనన్ని లెక్కలు చేయాలి.

సెల్ఫ్ బ్యాలెన్సింగ్ లెడ్జర్, రాయల్టీలు, అద్దె కొనుగోలు, వాయిదా కొనుగోలు పద్ధతులు, ఒంటి పద్దు విధానం, వ్యాపారేతర సంస్థల ఖాతాలు, అసంపూర్ణ రికార్డుల నుంచి ఖాతాలు, భాగస్వామ్య ఖాతాలు (ప్రవేశం, విరమణ, మరణం, రద్దు), బ్రాంచి ఖాతాలు, కంపెనీ ఖాతాలు - వాటాలు మొదలైన వాటిని అధ్యయనం చేయాలి. వాటిలోని వివిధ పద్ధతులను, సూత్రాలను, వివిధ ఖాతాల నమూనాలను, షెడ్యూల్ నెంబర్లను గుర్తు పెట్టుకోవాలి. ఇందులో లెక్కలకు సంబంధించిన ప్రశ్నలు ఎక్కువగా వస్తాయి.

కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటింగ్: జేఏఓ సాధించడంలో ప్రముఖపాత్ర వహించే సబ్జెక్టుల్లో ఇది ప్రధానమైంది. దీని నుంచి 25 మార్కులకు ప్రశ్నలు రావచ్చు. వ్యయ ప్రాథమిక భావనలు, మెటీరియల్, లేబర్ వ్యయాలు, ఓవర్ హెడ్స్, వివిధ కాస్టింగ్ పద్ధతులు, బ్రేక్-ఈవెన్ విశ్లేషణ తదితరాలను గత ప్రశ్నపత్రాల ఆధారంగా అధ్యయనం చేయాలి. ముఖ్యంగా వివిధ కాస్టింగ్ నిర్వహణలు, వాటిని పాటించే సంస్థలు, సూత్రాలను విశ్లేషిస్తూ చదవాలి. వివిధ పద్ధతుల్లో లెక్కలను ప్రాక్టీస్ చేయాలి. ముఖ్యాంశాలను, సూత్రాలను నోట్ చేసుకుని మళ్లీ మళ్లీ చదవడం మంచిది.

ఆడిటింగ్: ఉద్యోగ ఎంపికలో కీలకమైన మరో సబ్జెక్టు ఆడిటింగ్. దీని నుంచి 20 మార్కులకు ప్రశ్నలను ఇస్తారు. ఆడిటింగ్ ప్రాథమికాంశాలు, అంతర్గత తనిఖీ, వెరిఫికేషన్, కంపెనీల ఆడిట్, విభాజనీయ లాభాలు, భారతీయ ఆడిటింగ్ ప్రమాణాలు మొదలైన వాటిని చదవాలి. ఇందులో వివిధ సెక్షన్లు, సంవత్సరాలు, కనీస, గరిష్ఠ సంఖ్య, ఇతర నియమాలను విశ్లేషిస్తూ ప్రిపేర్ కావాలి. నిర్దేశించిన సిలబస్‌తో పాటు అకౌంటింగ్, వ్యాపార, ఆర్థిక రంగాల్లో వస్తున్న సంస్కరణలు, వర్తమానాంశాలను అధ్యయనం చేయాలి.

విభాగం-బి జనరల్ అవేర్‌నెస్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ: ఇందులో అభ్యర్థుల సాధారణ పరిజ్ఞానాన్ని పరీక్షించేందుకు వివిధ అంశాల నుంచి 20 మార్కులకు ప్రశ్నలు ఇస్తారు. ఇందులో న్యూమరికల్ ఎబిలిటీ, జనరల్ అవేర్‌నెస్, ఆంగ్ల పరిజ్ఞానం, తెలంగాణ ఉద్యమం-సంస్కృతి, కంప్యూటర్ పరిజ్ఞానం మొదలైనవి ప్రధానమైనవి.

రాత పరీక్షకు దాదాపు రెండు నెలల సమయం ఉంది. ప్రామాణిక పుస్తకాల ఆధారంగా రోజుకు 10 నుంచి 12 గంటల సమయాన్ని ప్రిపరేషన్‌కు అభ్యర్థులు కేటాయించాలి. వీలైనన్ని మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేయాలి.

రిఫరెన్స్ పుస్తకాలు

తెలుగు మాధ్యమం: ● ఫైనాన్షియల్ అకౌంటింగ్, అడ్వాన్స్‌డ్ అకౌంటింగ్, కార్పొరేట్ అకౌంటింగ్ ● కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటింగ్ ● ఆడిటింగ్ - తెలుగు అకాడమీ, హిమాలయ పబ్లికేషన్స్, కల్యాణి పబ్లికేషన్స్.

ఇంగ్లిష్ మీడియం: ◆ ఫైనాన్షియల్ అకౌంటింగ్, అడ్వాన్స్‌డ్ అకౌంటింగ్, కార్పొరేట్ అకౌంటింగ్ కోసం ఎస్‌పీ జైన్ అండ్ కెఎల్ నారంగ్, ఎస్ఎన్ మహేశ్వరి, ఆర్ఎల్ గుప్తా, వీకే గుప్తా పుస్తకాలు. ◆ కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటింగ్ కోసం ఎంఎన్ అరోరా, జైన్ అండ్ నారంగ్ ◆ ఆడిటింగ్‌కి ఆర్‌జే సక్సేనా, టీఎన్ టాండన్ - తెలుగు అకాడమీ, హిమాలయ పబ్లికేషన్స్, కల్యాణి పబ్లికేషన్స్.

జనరల్ అవేర్‌నెస్, న్యూమరికల్ ఎబిలిటీ కోసం ఏదైనా ఒక ప్రామాణిక పుస్తకం.

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

ఎన్ఎండీసీ, హైదరాబాద్
1. మెయింటెనెన్స్ అసిస్టెంట్ ట్రెయినీ (మెకానికల్/ ఎలక్ట్రికల్): 154 పోస్టులు
2. ఎలక్ట్రీషియన్/ క్యూసీఏ/ హెచ్ఈఎం (మెకానికల్/ఆపరేటర్) గ్రేడ్-3 ట్రెయినీ: 15 పోస్టులు

అర్హత: ఐటీఐ/డిప్లొమా, డిగ్రీ, డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి. **వయసు:** 18 నుంచి 30 ఏళ్ల మధ్య. **ఎంపిక:** రాత పరీక్ష, ట్రేడ్/ జాబ్ ప్రొఫిషియన్సీ టెస్టుల ఆధారంగా.
దరఖాస్తు: ఆన్‌లైన్.
చివరితేది: 19.02.2018.
వెబ్‌సైట్: https://www.nmdc.co.in/

నుమలిగర్ రిఫైనరీలో ట్రెయినీలు
1. గ్రాడ్యుయేట్ ఇంజినీర్ ట్రెయినీ (కెమికల్/ ఎలక్ట్రికల్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ మెకానికల్/ సివిల్/ ఐఐఎస్): 19 పోస్టులు
2. మేనేజ్‌మెంట్ ట్రెయినీ/ ఆఫీసర్ (ఫైనాన్స్): 02 పోస్టులు

అర్హత: ఇంజినీరింగ్ డిగ్రీ, ఎంబీఏ/ పీజీడీఎం, సీఏ ఉత్తీర్ణత. **ఎంపిక:** రాతపరీక్ష, బృందచర్చలు, ఇంటర్వ్యూ ఆధారంగా.
దరఖాస్తు: ఆన్‌లైన్. **చివరితేది:** 23.02.2018.
వెబ్‌సైట్: https://www.nrl.co.in/

ఏపీహెచ్ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్, బాపట్ల
ప్రాజెక్ట్ మేనేజర్ (వాటర్, శానిటేషన్ అండ్ హైజీన్): 03 పోస్టులు
అర్హత: పీజీ సోషల్ సైన్సెస్, పని అనుభవం.
వయసు: 40 ఏళ్లు మించకూడదు.
దరఖాస్తు: మెయిల్ ద్వారా పంపాలి
చివరితేది: 10.02.2018.
వెబ్‌సైట్: https://aphrdi.ap.gov.in/

వాక్ ఇన్ ఇంటర్వ్యూలు

రెపో్కో హోం ఫైనాన్స్‌లో అసిస్టెంట్ మేనేజర్లు
అసిస్టెంట్ మేనేజర్ (హెచ్ఆర్)/ మేనేజీరియల్ కేడర్ (హెచ్ఆర్) పోస్టులు
అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత, మూడేళ్ల పని అనుభవం.
వాక్ ఇన్ ఇంటర్వ్యూ తేది: 27.01.2018.
వేదిక: రెపో్కో హోం ఫైనాన్స్ లిమిటెడ్, కార్పొరేట్ ఆఫీస్, సర్దార్ పటేల్ రోడ్, గిండి, చెన్నై.
వెబ్‌సైట్: https://www.repcohome.com/

ఎయిర్ ఇండియా, చెన్నై
1. కస్టమర్ ఏజెంట్: 23 పోస్టులు
2. హ్యాండీమెన్: 98 పోస్టులు
అర్హత: ఏదైనా డిగ్రీ, ఏఈపీ ఉత్తీర్ణత, పని అనుభవం.
వయసు: 28 ఏళ్లు మించకూడదు.
వాక్ ఇన్ ఇంటర్వ్యూ తేది: 27.01.2018.
వేదిక: గవర్నమెంట్ హయ్యర్ సెకండరీ స్కూలు, అశోక్‌నగర్, చెన్నై.
వెబ్‌సైట్: http://www.airindia.in/

డీఆర్‌డీవోలో జేఆర్ఎఫ్
జూనియర్ రిసెర్చ్ ఫెలో (కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్/ సైకాలజీ): 04 పోస్టులు
అర్హత: బీఈ/బీటెక్, పీజీతోపాటు నెట్/ గేట్ ఉత్తీర్ణత. **వయసు:** 28 ఏళ్లు మించకూడదు.
వాక్ ఇన్ ఇంటర్వ్యూ తేది: 15.02.2018. **వేదిక:** హెడ్ క్వార్టర్స్ ఆర్ఏసీ, లఖ్‌నవూ రోడ్, దిల్లీ. **వెబ్‌సైట్:** https://rac.gov.in/

పూర్తి వివరాలు, మరిన్ని నోటిఫికేషన్ల కోసం www.eenadupratibha.net చూడవచ్చు.